# ఈనెల 10 నుంచి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు.




ఆతిధ్యం ఇవ్వనున్న పెదకూరపాడు జి ఆర్ సి ఆర్ కె శ్రీచైతన్య పాఠశాల. పెదకూరపాడు గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా మాణిక్యాలను రాష్ట్రస్థాయి పెదకబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చి ప్రోత్సహించి వారికి ఆర్థికంగా ఊతమిచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న పెదకూరపాడు జి ఆర్ సి ఆర్ కె శ్రీచైతన్య పాఠశాల మరోమారు రాష్ట్ర స్థాయి పోటీలకు సంసిద్ధమయ్యింది. రాష్ట్ర శాప్ ఛైర్పర్సన్ రవినాయుడు పర్యవేక్షణలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సహకారంతో ఈనెల 10వ తేదీ నుండి 12వరకు నియోజకవర్గ కేంద్రం పెదకూరపాడు జి ఆర్ సి ఆర్ కే శ్రీచైతన్య పాఠశాలలో రాష్ట్ర స్థాయి అండర్-20 క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గుత్తా కవిత, రాము ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర స్థాయి వాలీబాల్ పురుషుల విభాగంలో మందడి శివరామ కాళిబాబు మెమోరియల్ వారి సహకారంతో డై నైట్ పోటీలు నిర్వహిస్తున్నామని అండర్-20 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో రాయపూడి పాపయ్య-వెంకటసుబ్బమ్మ మెమోరియల్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు

# కాణిపాకం ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న కొట్టే సాయి ప్రసాద్ ప్రసంగం ప్రధానాకర్షణ

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు రిపోర్టర్ : రంజిత్**

శ్రీ కాణిపాకం స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు మరియు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయి ప్రసాద్ ప్రత్యేక అతిథిగా హాజరై, కొత్తగా బాధ్యతలు చేపట్టిన ధర్మకర్తలకు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హస్తకళల నైపుణ్య అభివృద్ధి సంస్థ అధ్యక్షులు మరియు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ( పిఏసి సభ్యుడు), తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, పూతలపట్టు శాసనసభ్యులు మురళి, కుప్పం నియోజకవర్గ ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీకాంత్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.సభలో మాట్లాడిన కొట్టే సాయి ప్రసాద్ , శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ప్రాధాన్యం, భక్తుల దర్శన భాగ్యానికి రూపొందించిన కొత్త విధివిధానాలు, అలాగే శ్రీ వరసిద్ధి వినాయక స్వామి కాణిపాకం దేవస్థానం వైభవం గురించి విశదీకరించారు.ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా దేవస్థానం ప్రాంగణం భక్తులు, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కళకళలాడింది.




# శ్రీకాళహస్తిలో పోలీసులు - హెచ్చరికలు జారీ

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం**



శ్రీకాళహస్తిలో ప్రతి ఏడాది విశేష భక్తి, శ్రద్ధలతో జరుపుకొనే రాష్ట్ర పండుగ అయిన ఏడు గంగమ్మల జాతర నేపథ్యంలో పట్టణంలో భద్రతా ఏర్పాట్లపై శ్రీకాళహస్తి ఒన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. డి.ఎస్.పి నరసింహమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జాతర సందర్భంగా చేపట్టనున్న పలు చర్యలను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ జాతర ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాలు సాగేందుకు పోలీసు విభాగం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని తెలిపారు. మొత్తం 270 మంది పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొని పర్యవేక్షణ చేపట్టనున్నారని వెల్లడించారు. జాతరలో మహిళలతో అస్లీల నృత్యాలకు తావులేదని మరియు యువత ప్రవర్తనపై ప్రత్యేకంగా హెచ్చరిస్తూ, జాతర సమయంలో మద్యం సేవించి రోడ్లపై అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని, దీనిపై ఎలాంటి సందేహం ఉండబోదని స్పష్టం చేశారు. అలాగే ట్రాఫిక్ నియమాల పాటనలో ప్రజలు సహకరించాలని, పోలీసుల సూచనలను గౌరవించాలని సూచించారు. అందరూ పోలీసులు, అధికారులు చేపట్టే చర్యలకు అండగా నిలిస్తే, ఏడు గంగమ్మల జాతరను మరింత భక్తి భావంతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించవచ్చని డి.ఎస్.పి నరసింహమూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన ప్రకాష్ కుమార్ మరియు వన్ టౌన్ ఎస్.ఐ రవి, నూతనంగా ఛార్జి తీసుకున్న టూటౌన్ స్టేషన్, తొట్టంబెడు స్టేషన్ మరియు శ్రీకాళహస్తి రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో..

**గాయత్రి వార్తలు**

యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పుట్టిన రోజు సందర్భంగా.. సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్, ఎస్సైలు చౌడయ్య,సంపత్ కుమార్,మహేష్ లు ..ఎరిక్షన్ బాబు ను ఘనంగా సన్మానించారు..ఆయన తో కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.




# పర్వతాలు(55)అనే వ్యక్తిపై గడ్డపార,కర్రలతో దాడి చేసిన ప్రత్యర్థులు...

- ములకలూరు శివారులో హత్య...
- ఘటనా స్థలంలోనే కుప్పకూలి మృతి చెందిన పర్వతాలు...
- మృతుడు పర్వతాలుది స్వగ్రామం అగ్రహారంగా గుర్తింపు...

**గాయత్రి వార్తలు**

కొంత కాలంగా అగ్రహారంలో ఓర్సు ముసలయ్యకి వేముల వెంకటేశ్వర్లుకి మధ్య వివాదాలు...వివాదాల కారణంగా కొన్నేళ్లుగా దేచవరంలో నివాసం ఉంటున్న పర్వతాలు...నేడు అగ్రహారంలో గడ్డిమోపు విషయంలో మరోసారి చెలరేగిన వాగ్వాదం...ములకలూరు వద్ద పొలంలో ఉన్న వేముల వెంకటేశ్వర్లుతో మరోసారి వాగ్వాదంకి దిగిన మృతుడు పర్వతాలు,తమ్ముడు కొడుకు ఓర్సు కోటేశ్వరావు...ములకలూరు-అగ్రహారం గ్రామాల మధ్య పొలాల్లో ఉన్న డెడ్ బాడీ...కోటేశ్వరరావుకు తీవ్ర గాయాలు ప్రభుత్వ ఆసుపత్రి కీ తరలింపు...ఘటనా స్థలానికి చేరుకొని విచారిస్తున్న పోలీసులు...



**గాయత్రి వార్తలు**



గ్రామంలో పేరెంట్ టీచర్స్ మీటింగ్లో పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ గారు మాట్లాడుతూ.
నేటి బాలల్ని రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్న ఆశయంతో కూటమి ప్రభుత్వం పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించింది.ప్రైవేట్ స్కూల్ మాదిరిగానే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి మాట్లాడుకునే వేదికను ఏర్పాటు చేశారు మన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు.ఇప్పుడు మీరందరూ విద్యార్థులు గా ఉన్నారు.భవిష్యత్తులో డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, కలెక్టర్లుగా, పోలీస్ ఆఫీసర్లుగా మారాలి అంటే ఇప్పుడు కష్టపడాలి. మీ తల్లిదండ్రులు కష్టపడేది మీకోసమే.మీ భవిష్యత్తు బాగుండాలని వారి జీవితాన్ని త్యాగం చేసి మీ కోసమే కష్టపడుతుంటారు.గురువులను,తల్లిదండ్రులకు ఇంటిలో ఉన్న పెద్దలను గౌరవించండి. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు ఎంత ఉందో అంతకన్నా ఎక్కువే ప్రభుత్వం మీ మీద కూడా ఖర్చు పెడుతుంది. సెల్ ఫోన్ వినియోగం తగ్గించండి! టెక్నాలజీని మన అవసరానికి వాడుకోవాలి కానీ.టెక్నాలజీకి బానిసలుగా తయారవ్వకూడదు. ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని మీ తల్లిదండ్రులకు,గ్రామానికి ,ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తున్న

# మంత్రి డోలా బాల వీరాంజనేయులను కలిసిన చెంచయ్య నాయుడు, విశ్వనాధం,

- నూతన చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :రిపోర్టర్ : రంజిత్**

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయులు స్వామీ ని మర్యాదపూర్వకంగా కలిసిన రంగినేని చెంచయ్య నాయుడు, శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మంత్రి కాలంకారీ వస్త్రంతో సత్కారం నిర్వహించి, అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా వేంకటగిరి చైర్మన్ విశ్వనాధం కూడా మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ భేటీ సందర్భంలో నూతన చైర్మన్లుగా నియమితులైన చెంచయ్య నాయుడు, విశ్వనాధం శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ఈ కార్యక్రమం రాష్ట్ర స్థాయి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాచరణలను పటిష్టం చేయడంలో, నాయకుల మధ్య సాన్నిహిత్యాన్ని బలపరచడంలో ముఖ్యమైన దశగా నిలిచింది



# శ్రీకాళహస్తిలో వన్ని కుల క్షత్రియుల నేతల సమావేశం




**శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు :**

ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని పొన్నాలమ్మ గుడి ఆవరణలో వన్ని కుల క్షత్రియ నేతలు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రస్తుత అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో వన్నె రెడ్డి సోదరులకు రాజకీయ ప్రాధాన్యత ఎలా కేటాయించబడిందో, గత ఎన్నికల ముందు హామీలను ఎలా అమలు చేయాలో అంశాలపై చర్చ జరిగింది. సమావేశంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు యువనేత నారా లోకేష్ అప్పటి పార్టీ అధినేతలుగా వన్నె కుల నేతలకు ఇచ్చిన హామీలను గుర్తుచేశారు. వీటిలో, ఎమ్మెల్సీగా లేదా ట్రస్ట్/తుడా చైర్మన్ గా స్థానికంగా నియామకం, రాజకీయ, ఆర్థిక, సామాజిక బలోపేతం, మరియు ఎంబీసీగా చేర్చే బాధ్యతలు ఉన్నాయి. ప్రస్తుత శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి రెండు రోజుల పాటు "బ్రేక్‌ఫాస్ట్ విత్ వన్నెకుల క్షత్రియులు" కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన నాయకులతో సమావేశమై, హామీలను అమలు చేయిస్తామని, పార్టీ బలోపేతం కోసం సహకరిస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి, వన్ని కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల రవి, పార్టీ నేతలు పేట బాలాజీ రెడ్డి, దొరై రాజు రెడ్డి, ముని రెడ్డి, సోయిండి. ఈశ్వర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, మురళి, గంగిరెడ్డి, నాగరాజా, మస్తాన్ రెడ్డి, శివారెడ్డి, మునయ్య, మునిసుబ్బారెడ్డి, ఆనంద్ రెడ్డి, పురుషోత్తం, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో వన్నె కుల నేతలు కమ్యూనిటీ భవనానికి రెండు ఎకరాల స్థలం, హామీల అమలు మరియు రాజకీయ, సామాజిక ప్రాధాన్యతలను త్వరగా కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# విజయవాడలో 52 బస్తాల బియ్యం పట్టివేత....

**గాయత్రి వార్తలు**



పట్టణ శివారు లో అర్ధరాత్రి పోలిసులు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.సనత్నగర్ వద్ద రేషన్ బియ్యాం లోడ్ వేళ్తుందన్న సమాచారం మేరకు దాడి చేశామని సిఐ వెంకటరమణ తెలిపారు.రాయుడు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని 52 బస్తాల బియ్యం స్వాధీనం చేసుకున్నామని చేప్పారు. రేషన్ బియ్యం కేసులో నరేంద్ర అనే వ్యక్తిని పటమట పోలిసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో"

**గాయత్రి వార్తలు**

మంచు తెరలను చీల్చుకుంటూ మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడమే "సంకల్పం గా " సాగిన "డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో" అవగాహన కార్యక్రమం జిల్లా పోలీస్ ఈగల్ విభాగం వారు సంయుక్తంగా నిర్వహించిన ఈ "డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో" కార్యక్రమంలో ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమంపై చెంచయ్య నాయుడు కీలక ప్రసంగం ఏఎంసి చైర్మన్‌ల రాష్ట్ర సమావేశం

- చెంచయ్య నాయుడు ప్రసంగం
  రైతుల సంక్షేమం పై ఫోకస్

**శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్**

విజయవాడలోని ఆర్.ఆర్.ఆర్ కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ ( ఏఎంసీ ) చైర్మన్‌ల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మార్కెట్ కమిటీల చైర్మన్‌లు హాజరైన ఈ సమావేశంలో తాజా వ్యవసాయ విధానాలు, మార్కెట్ అభివృద్ధి మార్గదర్శకాలు, రైతుల సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరై వేదికపై ప్రసంగించారు. ఆయన ప్రసంగంలో రైతుల సమస్యలు, మార్కెట్ ఆధునీకరణ, పారదర్శక సేవల ప్రాముఖ్యతలను వివరించారు.




తరువాత జరిగిన ఏఎంసీ చైర్మన్‌ల సన్మాన సభలో చెంచయ్య నాయుడు కూడా పాల్గొని ఇతర చైర్మన్‌లతో స్నేహపూర్వకంగా సందడి చేశారు. సమావేశం రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ రంగ అభివృద్ధికి, నాయకుల సాన్నిహిత్యానికి, భవిష్యత్ చర్యలకు దారితీశింది.

